# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గురువారం 27 జూన్ 2024


## సీహెచ్‌సీ ఆకస్మిక తనిఖీ



**రాయచోటి, జూన్ 26, ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.కొండయ్య బుధవారం వీరబల్లిలోని పీహెచ్‌సీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అదే విధంగా ల్యాబ్, ఫార్మసీ, వార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. విధులకు సక్రమంగా వస్తూ సమయ పాలన పాటించాలన్నారు. అదే విధంగా రోగులకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలన్నారు. హెల్త్ క్యాంప్‌లు, ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రోగ్రాం, డెలివరీస్, బీసీజీ వ్యాక్సినేషన్, ఇమ్యునైజేషన్ తదితర ప్రోగ్రాంల గురించి డా.మనీషతో చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డా.ఎన్.కొండయ్య, డా.జి.మనీషా, డీఎంహెచ్‌వో ఆఫీసు సిబ్బంది లక్ష్మీనారాయణ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

### మా భూమి కబ్జా చేస్తున్న వారిపై

## చర్యలు తీసుకోండి

– బాధితురాలు నూనె రాజేశ్వరి

**కడప వైద్యవిభాగం, జూన్ 26, ప్రభాతవార్త:**
మా భూమి కబ్జా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితురాలు నూనె రాజేశ్వరి అధికారులను వేడుకున్నారు. బుధవారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వారసత్వ రిత్యా నా తండ్రి నూనె సుబ్బరాయుడు నుంచి సర్వహక్కులు గల గోపవరం మండలం మా భూమి సర్వే నెంబరు 809లో 5.08 ఎకరాల భూమి ఉందని తెలిపారు. ఇందులో 2 ఎకరాల 54 సెంట్లు తమకు వచ్చిందని చెప్పారు. ఈ భూమి కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. ఈ భూమికి సంబంధించిన ఎమ్మార్వోకి రెవెన్యూ అధికారులకు తెలపగా వారిని కూడా బెదిరించడం జరిగిందన్నారు. దీని మీద మేము కోర్టును కూడా ఆశ్రయించడం జరిగింది. మాకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని తెలిపారు. మా భూమి మాకు వచ్చేటట్లు అధికారులు మాకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పునీత్ పాల్గొన్నారు.

# ఇడ్లీ, సాంబారు తిన్న విధ్యార్థులకు అస్వస్థత





**ముద్దనూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
ముద్దనూరు బాలుర ఉన్నత పాఠశాల సమీపంలోని బాలుర ఎస్సీ హాస్టల్‌లో ఉడికి ఉడకని ఇడ్లి తిని 8మంది విధ్యార్థులు వాంతులు, కడుపునొప్పితో అస్వస్థతకు గురయ్యారు. బాలుర హాస్టల్‌లో 28 మంది విధ్యార్థులు ఉన్నారు. బుధవారం ఉదయం విధ్యార్థులు హాస్టల్‌లో ఇడ్లి, సాంబార్ తిన్నారు. తిన్న కొద్ది సేపటికి యశ్వంత్, బన్ని, వెంకటేష్, సతీష్, లక్ష్మి నరసింహులు, సుశాంత్, పెంచల్ నర్సింహులు, నాగేంద్రలు కడుపునొప్పితో వాంతులు చేసుకొని తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. వెంటనే హాస్టల్ వార్డెన్ విధ్యార్థులను చికిత్స నిమిత్తం సమీపంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. విధ్యార్థులు అస్వస్థతకు గురైన విశయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగరాజు, జమ్మలమడుగు ఆర్డీఓ శ్రీనివాస్, సీఐ దస్తగిరి, సోషల్ వెల్ఫేర్ అధికారి సరస్వతి, అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారి స్వర్ణలత, ఫుడ్ ఇన్స్‌పెక్టర్ హరితలు హుటా హుటీన హాస్టల్‌ను పరిశీలించారు. విధ్యార్థుల అస్వస్థతకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. విధ్యార్థుల ఆరోగ్యం గురించి ఆరా తీశారు. అనంతరం విధ్యార్థులు తిన్న ఇడ్లి, సాంబార్‌ను, వసతిగృహాన్ని, అందులో ఉన్న నిత్యావసర వస్తువులను పరిశీలించారు. అస్వస్థతకు గురైన 8మంది విధ్యార్థుల్లో వైద్య చికిత్స అనంతరం ఏడుగురు ఆరోగ్యకరంగా ఉండగా, ఒక విధ్యార్థికి సెలైన్ పెట్టారు. కాగా ఈ సంఘటనపై సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి జిల్లా కలెక్టర్ విజయరామరాజుకు ఫోన్ చేసి సమాచారం తెలుసుకున్నారు. విధ్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేయాలని ఆదేశించారు. కాగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ నాగరాజు, ఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ తీవ్ర అస్వస్థతకు గురైన విధ్యార్థులకు అన్ని రకాలుగా వైద్య సేవలు అందించామన్నారు. విధ్యార్థులు తిన్న ఇడ్లి, సాంబార్ నమూనాలను ల్యాబ్‌లో పరీక్షిస్తున్నామన్నారు. ఈ సంఘటనపై విచారణకు ఆదేశించామని, నివేదిక అందిన వెంటనే సంబంధిత సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వసతి గృహ విధ్యార్థులు ఉన్నతాధికారుల ముందు మాకు త్రాగడానికి మంచినీరు లేదని బోరు నీరే త్రాగుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రభుత్వ వైద్య అధికారి కరిష్మా వైద్య సిబ్బంది అస్వస్థతకు గురి అయిన పిల్లలను పర్యవేక్షిస్తున్నారు. అస్వస్థతకు గురైన విధ్యార్థులను గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు శివశంకర్, నేషనల్ గిరిజన స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఎరుకల ప్రసాద్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి శివకుమార్, ఎస్ఎఫ్ఐ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు విధ్యార్థులను పరామర్శించారు. అనంతరం ఈ ఘటనకు సంబంధించిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను కోరారు.

### జిల్లాలో గంజాయి విక్రయాలు, అక్రమ రవాణాపై

# ఉక్కు పాదం

- జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక బృందాలతో నిఘా
- వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో గంజాయి కట్టడికి శ్రీకారం




**కడప క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:**
జిల్లాలో గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, విక్రయాలపై కొరఢా ఝుళిపించేందుకు వంద రోజుల కార్యాచరణ ప్రణాళికతో పోలీసు శాఖ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక పోలీసు బృందాలతో నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గతంలో గంజాయి కేసుల్లో ఉన్న వారిని మళ్లీ నేరాలకు పాల్పడకుండా పోలీసు స్టేషన్‌కు తీసుకొచ్చి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. పదే పదే గంజాయి నేరాలకు పాల్పడే వారిపై హిస్టరీ షీట్లు తెరవడంతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా చెక్ పోస్టులు ఏర్పాటు చేసి వాహనాల తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల ద్వారా కలిగే అనర్థాలపై కళాశాలలు, విద్యా సంస్థల్లో అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రజలు గంజాయికి సంబంధించిన సమాచారాన్ని 14500 టోల్ ఫ్రీ నంబరుకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. గంజాయి సేవించే వ్యసనానికి బానిసగా మారిన వారి సమాచారమిస్తే వారిని రిమ్స్‌లో సమగ్ర వైద్యశాలలోని డీ అడిక్షన్ కేంద్రానికి తరలించి తిరిగి వారిని సమాజంలో సాధారణ వ్యక్తుల్లా మార్చేందుకు పోలీసు శాఖ చర్యలు చేపట్టిందని ఎస్పీ వివరించారు.

## మైనింగ్ అగ్రస్థానంలో జింపెక్స్




**రైల్వేకోడూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
ఘనంగా గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్.దేశ చరిత్రలో కీర్తిశేషులు ఎస్పి గోఇంక ప్రవేశపెట్టిన జింపెక్స్ కంపెనీ దాదాపు 50 సంవత్సరాలు పూర్తి చేసుకొని గోల్డెన్ జూబ్లీ సెలబ్రేషన్స్లో ఎస్పీ గోవింద పాత్ర అమూల్యమైనదని ప్రముఖ మైనింగ్ అధినేత పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర నాయుడు కొనియాడారు. బుధవారం రైల్వేకోడూరు పట్టణంలోని రాజ్ కన్వెన్షన్ హాల్ నందు జింపెక్స్ గోల్డెన్ సెలబ్రేషన్స్ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని జింపెక్స్ అధినేత ఆర్ ఎస్ గో ఇంకా ఆధ్వర్యంలో ఘనంగా న్విహించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కస్తూరి విశ్వనాథ నాయుడు,ఏపీ ఎండీ సి సీపీ ఓ సుదర్శన్ రెడ్డి,మాజీ సిపిఓ విజయ సిన్హా,వినోద్ చౌదరి,పాటు మంగంపేట ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం మాచినేని విశ్వేశర నాయుడు మాట్లాడుతూ ఆర్ ఎస్ గో ఇంకా 17 సంవత్సరాల వయసు నుండి అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో వ్యాపారాన్ని భుజస్కంధాలపై వేసుకొని ఉన్నత శిఖరాలకు జింపెక్స్ కంపెనీని నడిపి ఇప్పటికి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో వారు పడిన శ్రమ అత్యంత గొప్ప విషయమని వారు అన్నారు.బాల్య దశ నుంచే జింపిక్స్ ను నడిపి వందలాది కుటుంబాలకు ఆహారాన్నిస్తూ దాదాపు నెలకు 72 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నదని ఆయన అన్నారు. ఆర్ ఎస్ గో ఇంకా అదేవిధంగా భారతదేశంలో నెంబర్ వన్ స్థాయికి జింపెక్స్ సంస్థలు తెచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించడంలో ఆయన నిత్య కృషివలుడని ఆయన కొనియాడారు.సంస్థ నిలబడడానికి కారకులు ప్రముఖులు కీర్తిశేషులు వైయస్ రాజారెడ్డి,వైయస్ రాజశేఖర్ రెడ్డి,వైయస్ వివేకనాంద రెడ్డి తదితరులతో పాటు ప్రముఖ ఐబిసి కంపెనీ సిఎంఆర్ కంపెనీతో పాటు మంగంపేట వ్యాపారస్తులు గూనిపాటి సోదరులు,గుతి రెడ్డి శ్రీనివాసులు రెడ్డి తదితరులు తమ సంస్థకు ఎంతో చేయూతనిచ్చారని వారి సేవలు మరువమని మాచినేని అన్నారు.దేశంలో అగ్రస్థానంలో నింపిన జింపెక్స్ ఇతర దేశాలైన సింగపూర్, దుబాయి, దావోస్ తదితర దేశాలలో అగ్రస్థానాన్ని సంపాదించిందని వారు పూర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గల్లా శ్రీనివాసులు, నారాయణ రెడ్డిలతో పాటు మంగంపేట మైనింగ్ వ్యాపారవేత్తలు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్ఎప్ గోయింగ్‌ను ప్రముఖ రాజకీయ నాయకులు పూల మాలలు, శాలువాలతో సన్మానాన్ని నిర్వహించారు.

## కొట్టాలలో సల్లాపురమ్మ అమ్మవారి జాతర

**కలికిరి, జూన్ 26, ప్రభాతవార్త:**
కొట్టాల గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ సల్లాపురమ్మ అమ్మవారి జాతర బుధవారం సిద్దపూజతో అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా గ్రామంలో పోతుల రాజు దేవుడిని పురవీధుల్లో ఊరేగిస్తూ సిద్దపూజ నిర్వహించి ఆలయానికి స్వామి వారిని, అమ్మవారిని ఆలయ ధర్మకర్తలు తీసుకొచ్చారు. బుధవారం రాత్రి చాందినీ బండ్లతో అమ్మవారికి భక్తులు సిల్లు బోనాలతో బోనాలు చెల్లించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి జాతరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. జాతరలో రాజంపేట పార్లమెంటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, ఆలయ ధర్మకర్త వాసనూరి చల్లయ్య, అదే విధంగా గ్రామ పెద్దలు అమ్మవారిని జాతర సందర్భంగా ప్రత్యేక అలంకరణ చేశారు. అధిక సంఖ్యలో అమ్మవారి ఆలయానికి చేరుకొని పూజలు నిర్వహించారు. ఏటా సల్లాపురమ్మ జాతరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఓ ప్రత్యేకత ఉంది. దీంతో కలికిరి సీఐ మోహన్ భారీ బందోబస్తుతో జాతరలో జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా బందోబస్తు నిర్వహించారు. దీంతో జాతర ప్రశాంతంగా జరిగింది. అధిక సంఖ్యలో ప్రశాంత వాతావరణలో అమ్మవారిని దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. గురువారం పీలేరు నియోజకవర్గం నూతన ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి తమ గ్రామ దేవత అయిన శ్రీసల్లాపురమ్మను దర్శించుకోనున్నట్లు రాజంపేట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు చంద్రశేఖర్ తెలిపారు.

## జూనియర్ ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో శ్రీ విద్య ప్రభంజనం

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:**
స్థానిక సూపర్‌బజార్ రోడ్డులోని శ్రీ విద్య జూనియర్ కాలేజి విధ్యార్థులు బుధవారం విడుదలైన జూనియర్ ఇంటర్ అడ్వాన్స్డ సప్లిమెంటరీ ఫలితాలలో సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపల్ కె.ఓ.వి. రమణారావు తెలిపారు. జూనియర్ ఎంపీసి విభాగంలో 470మార్కులకు గానూ తేజశ్విని-467, గీతాంజలి-465, సనాసుహాన 465, ముస్కాన్-465, లిఖిత, సాహితి, ఉషశ్రీలు-464, నస్రీన్-463, రాజేష్, నవ్యశ్రీ, యోషితాలు-462, నాగగాయత్రి, హాసిని-460, జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను సఫియా-434, మూయిజ్-433, రహమతున్నీసా బేగం, షబ్రిన్-432, తహసీన్-431, నౌస్మిన్ భాను-430 మార్కులు సాధించారని వివరించారు. ఈ సంధర్భంగా బుధవారం ప్రతిభ కనబరిచిన విధ్యార్థులను కళాశాల డైరెక్టర్లు శ్రీకాంత్‌కుమార్ రెడ్డి, రామమోహన్‌లు అభినందించారు.

## అద్దెవారిపల్లె గ్రామాన్ని సందర్శించిన ఎంపీడీవో

**కలికిరి, జూన్ 26, ప్రభాతవార్త:**
మండలంలోని అద్దెవారిపల్లె గ్రామానికి బుధవారం ఎంపీడీవో రామకృష్ణ సందర్శించారు. పంచాయతీ రాజ్ కమిషనర్ కన్నబాబు ఆదేశాల మేరకు పంచాయతీల్లో అధికారులు పర్యటించి సీజనల్ వ్యాదుల పట్ల, మంచినీటి సమస్యల పట్ల ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలకు మంచినీరు అందించాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో బుధవారం ఎంపీడీవో మండలంలో 3 టీంలుగా అధికారులను ఏర్పాటు చేసి పంచాయతీల్లో పర్యటించే విధంగా చర్యలు తీసుకున్నారు. ఎంపీడీవో రామకృష్ణ అద్దెవారిపల్లె గ్రామాన్ని సందర్శించి మంచినీటి సమస్యలపై ఆరా తీశారు. మంచినీటి సమస్యపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డయేరియాపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలి

**దువ్వూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
వాతావరణ పరిస్థితులు మారుతున్నాయని వర్శాలు మొదలైనందున సీజనల్ వ్యాధులైన డయేరియా, మలేరియా వంటి వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాటి పట్ల జాగ్రత్త వహించాలని మండల ప్రత్యేక అధికారి మైకెల్ రాజీవ్ అన్నారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం నందు మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సంధర్భంగా అధికారులు మాట్లాడుతూ మండలంలోని ప్రతి వీధిని, ప్రతి ఇంటిని పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లించాలన్నారు. అలాగే పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో ప్రతి రోజు తిరుగుతూ ఎక్కడా నీరు నిల్వ లేకుండా చూడాలని అలాగే పైప్‌లైన్‌కు మరమ్మత్తులు చేయాలని పేర్కొన్నారు. మండలంలో చౌకదుకాణాల పరిస్థితులపై తహసీల్దార్ ఉమారాణి వివరించారు. ఎక్కడైనా భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. అలాగే విద్యుత్, గ్రామీణ ఉపాధి హామీ, పశుసంవర్ధక శాఖ, గృహనిర్మాణం, పంచాయతీరాజ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ సుగుణ శ్రీ, జడ్పీటీసీ ఏరువ కృష్ణయ్య, మండల స్థాయి అదికారులు పాల్గొన్నారు.

## ఘనంగా ఛత్రపతి సాహో మహరాజ్ జయంతి వేడుకలు

**దువ్వూరు, జూన్ 26, ప్రభాతవార్త:**
స్థానిక దువ్వూరులో బహుజన సమాజ్ పార్టీ కార్యాలయంలో భారతదేశ రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహో మహారాజ్ 150వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు కుమారి, జిల్లా అధ్యక్షుడు జయరాం ఆధ్వర్యంలో ఛత్రపతి సాహో మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఆయన సేవలను కొనిఆడారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి సారిగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చదువు కొరకు ట్రాన్స్‌ఫర్ చేసిన వ్యక్తి ఛత్రపతి సాహో మహరాజ్ అన్నారు. భారత రాజ్యాంగంలో పేద విధ్యార్థులు చదువుకొనుటకు విదేశాలకు పోవుటకు ఆర్థిక రిజర్వేషన్లు ఈయనదే అని పేర్కొన్నారు. ఆయన చేసిన సేవలను ఈ సంధర్భంగా గుర్తుకు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు వెంకటనారాయణ,గంగన్న, చంద్రాయుడు, ఓబులేసు, ఓబులమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కు చెల్లించుకున్న గంగవరం ఆదినారాయణ రెడ్డి

**ఖాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల్లో మైదుకూరు టిడిపి ఎమ్మెల్యేగా పుట్టా సుధాకర్ యాదవ్ గెలుపొందిన సంధర్భంగా మండల టిడిపి నాయకులు గంగవరం ఆదినారాయణ రెడ్డి శ్రీ నాగనాదేశ్వర స్వామి ఆలయంలో మొక్కు చెల్లించుకున్నారు. స్వామి వారికి 101కొబ్బరికాయలు కొట్టిన అనంతరం అభిషేకాలు నిర్వహించారు. ఈ సంధర్భంగా గంగవరం ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ పుట్టా గెలుపుకు సహకరించిన ఖాజీపేట మండల ప్రజలకు, తన మిత్రులు, శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు తెలిపారు. నాగనాధేశ్వర స్వామి ఆలయం గంగవరం రామిరెడ్డి, డీఎల్ రవీంద్రరెడ్డి కృషి వల్ల అభివృద్ధి చెందిందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలాధ్యక్షుడు లక్ష్మిరెడ్డి, సుమన్ రెడ్డి, కిశోర్‌కుమార్ రెడ్డి, మురళీమోహన్ రెడ్డి, లాయర్ నారాయణ రెడ్డి, కృష్ణ చైతన్యరెడ్డి, బొగ్గుల చంద్ర ఓబుళరెడ్డి, పల్లె గంగాధర్, నంద్యాల సుబ్బయ్య, హరినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**ఖాజీపేట, జూన్ 26, ప్రభాతవార్త:**
ఈ మధ్య కాలంలో ఖాజీపేట మండలంలో రాజకీయ పార్టీల నాయకులు, వారి అనుచరులు సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టె వ్యాఖ్యలు చేస్తున్నట్లు మా దృష్టికి వచ్చిందని మైదుకూరు డీఎస్పీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఖాజీపేటలో బుధవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇరు పార్టీల వారు రెచ్చగొట్టె వ్యాఖ్యల వల్ల శాంతి భద్రతల సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆయన అన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరూ మాట్లాడిన వారిపైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకురావాలని డీఎస్పీ వెంకటేశ్వర్లు అన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన ఏన్జీవో ఉద్యోగులు

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:**
జిల్లా ఏపీఎన్జీవో నాయకులు బుధవారం శాసనసభ్యుడు నంద్యాల వరదరాజుల రెడ్డిని నెహ్రూ రోడ్డులోని ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఏపీఎన్జీఓ జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, సహా అధ్యక్షులు తిమ్మారెడ్డి, కోశాధికారి నిత్యపూజయ్య, ప్రొద్దుటూరు తాలుకా అధ్యక్షులు కేజే రఘురామిరెడ్డి, కార్యదర్శి రామసుబ్బయ్య, సహాధ్యక్షులు సదాశివ, సిటీ ఉపాధ్యక్షులు పద్మనాభం, మైదుకూరు అధ్యక్షులు చంద్రమౌళి, కార్యదర్శి రాఘవ, జిల్లా తాలుకా కార్యవర్గం ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఉన్నారు.

### సమయం ఇచ్చిన కూరగాయల మార్కెట్‌కు

# పేరు మార్చని కౌన్సిల్

– ఇకనైనా పేరు కౌన్సిల్‌లో తీర్మాణం చేయాలి – బోర్డు మార్చిన కూటమి నేతలు

– దేవుడితో పెట్టుకుంటే ఓటమి పాలు – కూటమి నేతలు, హిందూ ఐక్యవేదిక నాయకులు

**పులివెందుల, జూన్ 26, ప్రభాతవార్త ః**



పులివెందుల పట్టణంలోని శ్రీరంగనాథస్వామి ఆలయం వద్ద ఉన్న కూరగాయల మార్కెట్‌కు రంగనాథస్వామి పేరు పది రోజుల్లో మార్చాలని మున్సిపల్ పాలకమండలికి పది రోజులు సమయం ఇచ్చామని, కానీ 20రోజులైనా పట్టించుకోలేదని, అందుకే మేము రంగనాథస్వామి కూరగాయల మార్కెట్ అని బోర్డు పెట్టామని కూటమి నేతలు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వంగల శశిభూషణ్‌రెడ్డి, మార్కెట్ కమిటి మాజీ ఛైర్మన్ తూగుట్ల మధుసూధన్‌రెడ్డి, టీడీపీ పట్టణ మాజీ అధ్యక్షుడు మద్దూరి వెంకటరామిరెడ్డి, కూటమి నాయకులు, హిందూ ఐక్యవేదిక సభ్యులు అన్నారు. బుధవారం కూరగాయల మార్కెట్ వద్ద విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ గతంలో శ్రీరంగనాథస్వామి కూరగాయల మార్కెట్ అని ప్రజలంతా పిలిచేవారన్నారు. వైఎస్ఆర్‌సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత మోడలింగ్ చేసి కొంతమంది నాయకులు మెహర్బానీ పొందేందుకు వైఎస్ఆర్ కూరగాయల మార్కెట్‌గా పేరును మార్చారని, దీనిని రంగనాథస్వామి కూరగాయల మార్కెట్‌గా మార్చాలని కోరుతూ హిందూ ఐక్యవేదిక సభ్యులు, తెదేపా, బీజేపీ నాయకులు గత కొన్నేళ్లుగా పోరాడుతున్నారని, దేవదేవుడితో పెట్టుకోవద్దని, తగిన మూల్యం చెల్లించాల్సి వస్తుందని చెప్పినా వినకుండా అధికార, అహంకారంతో ఉన్న వైఎస్ఆర్‌సీపీ నాయకులు వైఎస్ఆర్ మార్కెట్‌గా పేరు మార్చారన్నారు. కౌన్సిల్‌లో చాలామందికి ఇష్టం లేకపోయినా కొంతమంది కౌన్సిలర్ల బలవంతంతో హిందువుల మనోభావాలు దెబ్బతినేలా తీర్మానం చేశారన్నారు. దీంతో ప్రస్తుతం ప్రభుత్వం మార్పు కావడంతో సమయం ఇచ్చామని, వాళ్లు మార్చకపోవడంతో మేము మార్పు చేసిన బోర్డు పెట్టామన్నారు. ఎక్కడచూసినా వైఎస్ఆర్‌సీపీ నాయకులు ప్రసిద్ధ పేర్లను మారుస్తూ వచ్చారని, ఇకపై వాటన్నింటినీ సహించబోమన్నారు. వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎన్నో హిందూ ఆలయాలపై దాడులు జరిగాయని, వాటిని మౌనంగా చూస్తూనే ఉండిపోయామని, ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవన్నారు. దేవుడితో పెట్టుకుంటే పుట్టగతులు ఉండవన్న విషయం ఈ ఎన్నికల్లో తెలిసిందని, ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని వైఎస్ఆర్‌సీపీ కౌన్సిలర్లు పేరు మార్చుతూ కౌన్సిల్ తీర్మానం చేయాలని, లేకపోతు మరిన్ని పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఇప్పుడు మార్చి పెట్టిన బోర్డు కానీ మారిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు తూగుట్ల సిద్ధారెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, మహబూబ్బఆషా, తదితర నాయకులు, హిందూ ఐక్యవేదిక సభ్యులు పాల్గొన్నారు.

## ఈనెల 30న మాజీ సీఎం రాక

**కలికిరి, జూన్ 26, ప్రభాతవార్త:**
ఈనెల 30వ తేదీ ఆదివారం సాయంత్రం 3 గంటలకు ఉమ్మడి రాష్ట్రం మాజీ సీఎం నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి బెంగళూరు నుంచి బయలుదేరి కలికిరికి రోడ్డు మార్గంలో చేరుకుంటారని మాజీ సీఎం వ్యక్తిగత కార్యదర్శి కృష్ణప్ప తెలిపారు. జులై నెల 1, 2, 3 తేదీల్లో బీజేపీ, టీడీపీ, జనసేన కార్యకర్తలకు అదే విధంగా ప్రజలకు అందుబాటులో ఉండి కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తారన్నారు. అనంతరం వివిధ కార్యక్రమాల్లో మాజీ సీఎం పాల్గొంటారని కృష్ణప్ప తెలిపారు. ఈ కార్యక్రమాలను కూటమి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## జగన్ ప్రజలకు క్షమాపణ చెప్పాలి

**రాజంపేట అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:**
లోక్‌సభ స్పీకర్ ఎన్నికల్లో ఎన్‌డిఏ ప్రతిపాదిత అభ్యర్థి ఓం బిర్లాకు మద్ధతునిచ్చిన వైసీపీ స్వార్థం నేడు బహిర్గతం అయిందని టిడిపి రాజంపేట పట్టణ కార్యదర్శి అబూబకర్ అన్నారు. తాను ముస్లింల పక్షపాతినని, తాను బిజెపికి వ్యతిరేకమని చెప్పే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కేవలం తన స్వార్థం కోసం బిజెపికి మద్దతు ఇవ్వడం నిజం కాదా అని ప్రశ్నించారు. ముస్లింల ఓట్ల కోసం బిజెపికి వ్యతిరేకమని చెప్పిన జగన్ ఇప్పుడు అదే ఎన్డీయే ప్రతిపాదిత స్పీకర్ అభ్యర్థికి మద్ధతునిచ్చి మోసం చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

# మత్తు పదార్థాల వినియోగంపై వ్యతిరేకంగా అవగాహన కార్యక్రమం



రాయచోటి, జూన్ 26, ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళావాలలో బుధవారం మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థుల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎం.సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచిస్తూ కొకైన్, హెరాయిన్, గుట్కా, పొగాకు, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన అనారోగ్యానికి గురై బరువు తగ్గడం, ఆందోళనకు గురి కావడం, ఏకాగ్రత కోల్పోవడం, ఆకలి మందగించడం వంటి దుష్ప్రభావాలకు గురవుతారని వివరించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సమాజంలో మత్తు పదార్థాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత మత్తు పదార్థాల వినియోగం వల్ల మత్తుతో జీవితం చిత్తు అవుతుందని డ్రగ్స్ సేవించడం వలన నేరాలకు పాల్పడడం, స్నేహితులు, బాంధవ్యాలను మరిచి కుంగిపోయి ఆత్మహత్యలకు దారి తీస్తుందని వివరించారు. మత్తు పదార్థాల వినియోగ రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మరియు వీటి వలన కలిగే దుష్ప్రభావాలను ప్రజలలోకి తీసుకెళ్లి వారిలో చైతన్యం తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డా.వి.బాలాజీ, వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ అధికారి కరుణాకర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు కాలరాస్తున్న మత్తు పదార్థాలు



జమ్మలమడుగు, జూన్ 26, ప్రభాతవార్త:
విద్యార్థులు బంగారు భవిష్యత్తును మత్తు పదార్థాలు దురలవాట్లు కాలరాస్తున్నాయని వారి జీవితాలను అధోగతి పాలు చేస్తున్నాయని జమ్మలమడుగు బార్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ బూతమాపురం సుబ్బారావు పేర్కొన్నారు. బుధవారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా జమ్మలమడుగు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు బార్ అసోసియేషన్ సభ్యులు, అద్వకేట్ ఎక్సైజ్ పోలీసులు మరియు స్థానిక పోలీసులు ప్రభుత్వ జూనియర్ కాలేజీ యాజమాన్యంతో కలిసి జమ్మలమడుగు పట్టణంలో మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు మరియు దుష్పరిణామాలపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే మత్తు పదార్థాలకు మాదక ద్రవ్యాలకు బానిసలు కాకూడదని వారి బంగారు భవిష్యత్తు దుర్భరంగా మారుతుందని భవిష్యత్తుతో పాటు వారి ఆరోగ్యం కూడా క్షీణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ లత, ఎస్సై సుబ్బారావు, బార్ అసోసియేషన్ అడిషనల్ సెక్రటరీ నాగార్జునరెడ్డి, సభ్యులు, అద్వకేట్లు సంధ్య, సురేంద్రారెడ్డి, ఓబులేసు, కొత్త మాస్ భాస్కర్, జూనియర్ కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## చెప్పకుండానే 11 ఇండ్లను కూల్చివేశారు



రైల్వేకోడూరు, జూన్ 26, ప్రభాతవార్త:
రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మంగంపేట యానాదులు నివసిస్తున్న 11 నివాసాలను నోటీసులు ఇవ్వకుండానే నివాసాలను కూల్చివేశారని మంగంపేట యానాదులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉదయం బుధవారం మంగంపేట గ్రామ పరిధిలోని యానాదులు నివసిస్తున్న నివాసాలను ఏపీ ఎంపీపీ సంస్థ నివాసాలపై పూర్తి స్థాయిలో కక్ష కట్టుకొని నిర్మాణాలను తోసి వేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా వద్ద సర్వే పట్టాలను పొంది ఉన్నామని యాజమాన్యం పూర్తిస్థాయిలో సమాచారం ఇవ్వకుండా జెసిపి యంత్రాలతో పూర్తి స్థాయిలో నేలమట్టం చేశారని వారు అన్నారు. వైసిపి ప్రభుత్వం ఉన్న సందర్భంలో ఎటువంటి హాని తలపెట్టని యాజమాన్యం ఏకపక్షంగా నిర్ణయాలను తీసుకొని యానాదుల నివసిస్తున్న ఇళ్లపై దురిద్దేశంతో కక్ష కట్టి కూల్చివేశారని దీనిపై సంబంధిత యాజమాన్యానికి జిల్లా ఉన్నాతాధికారులకు ఫిర్యాదు చేస్తామని రానున్న రోజుల్లో ప్రజా సంఘాలతో ధర్నాలు నిర్వహిస్తామని అన్నారు.

## నాణ్యత పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు



ప్రొద్దుటూరు, జూన్ 26, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని హోటళ్లలో ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత పరిసరాల పరిశుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి హెచ్చరించారు. బుధవారం పట్టణంలోని హోటళ్లను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హోటళ్లలో నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని హోటల్ నిర్వాహకులను ఆదేశించారు. కొన్ని హోటళ్లలో ఫ్రిజ్‌లో మాంసపు ఆహార పదార్థాలను నిల్వ ఉంచడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వాటిని మున్సిపల్ సిబ్బంది నిర్వీర్యం చేశారు. ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు డ్రమ్ములు, టార్పాలిన్ పట్టలు పంపిణీ

పెండ్లిమర్రి, జూన్ 26, ప్రభాతవార్త:
మండలంలోని ప్రకృతి వ్యవసాయం చేసే ఎస్సీ కౌలు రైతులకు ఎస్సీ కార్పొరేషన్ వారి సహకారంతో డ్రమ్ములు మరియు టార్పాలిన్ పట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఎఫ్ సందీప్‌కుమార్ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేసే రైతులు జీవామీతం తయారు చేయడానికి మరియు ఘన జీవామృతం మరియు కషాయాలు తయారు చేయడానికి ఎస్సీ కార్పొరేషన్ వారి చిన్న పారితోశకం ఇవ్వడం జరిగింది. గంగిరెడ్డి మాస్టర్ ట్రైన్ మాట్లాడుతూ రాబోయే ఖరీఫ్ సీజన్‌లో ప్రకృతి వ్యవసాయం చేయడానికి రైతులు ముందుకు రావాలని తెలిపారు. రైతులకు పురుగు తెగుళ్ల నివారణ కషాయాలు అందుబాటులో ఉండాలని ప్రకృతి వ్యవసాయం సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్ మేకర్స్ గంగిరెడ్డి సిబ్బంది, ఎస్సీ రైతులు హాజరయ్యారు.

## మాకు న్యాయం చేయండి

సిద్ధవటం, జూన్ 26, ప్రభాతవార్త:



సిద్ధవటం మండలం టక్కోలి గ్రామంలో నివాసమున్న రైతు ఓబులేసు అనే రైతు పొలం సర్వే నెంబర్ 280లో 0.91 సెంట్లు పట్టా భూమి సిద్ధవటం న్యాయస్థానం పరిధి నుండి ఇంజక్షన్ ఆర్డర్ మంజూరైందని దీనిపై ప్రక్క రైతులు కోర్టు ధిక్కరణ ఉల్లంఘించి భూమిని సాగు పనులు చేస్తున్నారని రైతు కుమారుడు ఓబయ్య బుధవారం విలేకరుల సమావేశంలో తెలియజేశారు. మాకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు. సిద్ధవటం తహసీల్దార్‌కి లాయర్ ద్వారా ఇంజక్షన్ ఆర్డర్ అందజేయడం జరిగిందన్నారు. టక్కోలి వీఆర్వో రమణ వివరణ కోరగా సిద్ధవటం న్యాయస్థానం పరిధిలో ఉన్నదని పొలంలో ఎవరూ ఎలాంటి పనులు చేయకూడదన్నారు.

## వైవియు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ ఈశ్వర్ రెడ్డిని తొలగించాలి

రాజంపేట అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:




యోగివేమన యూనివర్సిటి కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ ఆచార్య ఈశ్వర్ రెడ్డిని వెంటనే తొలగించాలని, రెండేళ్లలో ఆయన చేసిన అక్రమాలపై విచారణ చేయాలని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. బుధవారం టిఎన్ఎస్ఎఫ్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలుగు డిపార్ట్‌మెంట్ ఆచార్య ఈశ్వర్ రెడ్డి 09-09-2021వ తేదిన యోగి వేమన యూనివర్సిటి కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా నియమితులు అయ్యారని, అదే తేదిన ఆచార్య సుబ్బరాయుడు డీన్, సీడీసీగా నియమితులు అయ్యారన్నారు. కానీ డీన్, సిడిసిగా సుబ్బరాయుడు రిలీవ్ చేయడం జరిగిందన్నారు. రెండు సంవత్సరాలు పూర్తయిన కూడ ఈశ్వర్ రెడ్డిని ఎందుకు కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్‌గా తొలగించలేదన్నారు. ఎందుకంటే కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి సమీప బంధువు, వైఎస్ఆర్ అర్కిటెక్చర్ యూనివర్సిటి రిజిస్ట్రార్ ఆచార్య ఈసి సురేంద్రరెడ్డి ప్రధాన అనుచరుడు చైర్మెన్ హేమచంద్రారెడ్డి, సమీప బంధువు కాబట్టే ఈశ్వర్ రెడ్డి ఇంకా కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ పదవిలో ఉంచారని ఆరోపించారు. వైకాపా ప్రభుత్వ పెద్దలను అడ్డుపెట్టుకొని కళావాలల యాజమాన్యాలను బెదిరించి బిఇడ్ కళాశాలలో వాటాలు, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ హోదా అడ్డం పెట్టుకొని ఫెయిల్ అయిన విద్యార్థులను పాస్ చేయించినందుకు కొంతమంది ప్రైవేట్ కళాశాలల లెక్చరర్లను ఏజెంట్లుగా పెట్టుకొని డబ్బులు వసూలు చేసినట్లు కూడ తమ దృష్టికి వచ్చిందన్నారు. బాధ్యతలు చేటప్టినప్పటి నుండి ఈశ్వర్ రెడ్డి, మొబైల్ నందు ఆయన వాట్సాప్ డేటా(కాల్,మెసేజ్‌లు) బయటికి తీసి ఆయన ఫోన్ పే, గూగుల్ పే, పేటీఎంల స్టేట్మెంట్లు బయటపెడితే ఎవరి దగ్గర నుండి ఎంతెంత వసూలు చేశారో బయటకు వస్తుందన్నారు. ఆచార్య ఈశ్వర్ రెడ్డి వైకాపా సిద్ధం సభలకు పాటలు రాశారని ఆరోపించారు. కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ నుండి రిలీవ్ చేసి, ఆయన చేసిన అక్రమాలు, ఆర్థిక లావాదేవీల మీద విచారణ చేసి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని అన్నారు.

## మాదకద్రవ్యాల పట్ల యువత అప్రమత్తంగా మెలగాలి



ముద్దనూరు, జూన్ 26, ప్రభాతవార్త:
అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవం సంధర్భంగా స్థానిక సీఐ దస్తగిరి, ఎస్ఈబి సీఐ జయనాయుడు తోటి సిబ్బందితో కలిసి బుధవారం పాతబస్టాండ్ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు విద్యార్థులతో కలిసి అవగాహణ ర్యాలీ చేపట్టారు. మద్యం, గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసై బంగారు భవిష్యత్తును అంధకారంలోకి మారి దుర్భరంగా మారుతుందని, భవిష్యత్తుతో పాటు వారి ఆరోగ్యం కూడ చిన్న వయస్సులోనే క్షీణించి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల జరిగే అనర్థాలు, దుష్పరిణామాలపై అవగాహణ కల్పించారు. మత్తు నిద్రలో సుమారు 20ఏళ్ల లోపు యువత ఉండటం గంజాయి అంటే తెలియని యువకులే తీనికి బానిసలవుతున్నారు. కావున ఇలాంటి అలవాట్లకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఈ.బి అధికారులు, ఎస్ఐ మైనుద్దీన్, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా కట్టిన వైకాపా కార్యాలయాలు అక్రమ కట్టడాలు కాదా?

రాజంపేట అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:



అనుమతులు లేకుండా వైకాపా కార్యాలయాలు కట్టడం అక్రమం కాదా? అధికారంలో ఉండే ప్రభుత్వం నిబంధనలు వర్తించవా అని టిడిపి జిల్లా అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్ రాజు ప్రశ్నించారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాడు ముఖ్యమంత్రిగా జగన్‌మోహన్ రెడ్డి అధికార పగ్గాలు చేటప్టిన వెంటనే అనుమతులు లేవంటూ ప్రజావేదికను కూల్చివేశారని, రాష్ట్ర వ్యాప్తంగా అనుమతులు లేని కట్టడాలను కూల్చివేస్తామని ప్రకటించి అక్రమ కట్టడాల పేరిట ప్రతిపక్ష నేతలకి చెందిన కట్టడాలు కూల్చివేశారని గుర్తు చేశారు. కానీ ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వైకాపా కార్యాలయాల భవణాల నిర్మాణాలు చేపట్టారని, మరి ఆనాడు చెప్పిన మాటలు నిబంధనలు మీ వైకాపా భవణాలకు వర్తించవా? మరి మీరు చెప్పినట్టు ఈ అక్రమ కట్టడాలను కూల్చివేయాలి కదా అని జగన్‌మోహన్ రాజు ప్రశ్నించారు. స్థానిక సంస్థల అధికారులు అనుమతులు లేని భవణాలకు నోటీసులు జారీ చేస్తుంటే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంపై ఎందుకు గగ్గోలు పెడుతున్నారో వైకాపా నాయకులు సమాధానం చెప్పాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 18జిల్లాలలో వైకాపా కార్యాలయ భవణాలకు స్థానిక సంస్థల నుంచి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని ఆయన అన్నారు. శ్రీకాకుళం, అనకాపల్లి, పార్వతీపురం, కాకినాడ, రాజమండ్రి, ఏలూరు,, విజయవాడ, తాడేపల్లి, అన్నమయ్య, నరసరావుపేట, బాపట్ల, నెల్లూరు, నంద్యాల, కడప, అనంతపురం, పుట్టపర్తి, తిరుపతిలో భవణ నిర్మాణ అనుమతుల కోసం కనీసం ధరఖాస్తు కూడ చేయలేదన్నారు. విశాఖ, విజయనగరం, మచిలీపట్నం, కర్నూలులో ఆన్‌లైన్‌లో ధరఖాస్తులు చేసిన వాటికి ఎలాంటి అనుమతులు రాలేదని ఈ సంధర్భంగా గుర్తుచేశారు. సాధారణంగా భవణ నిర్మాణాలు చేపట్టే ముందు స్థానిక సంస్థల అనుమతులు తీసుకుంటారని కానీ ఇక్కడ వైకాపా ఆ నిబంధన పాటించలేదని చమర్తి విమర్శించారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వూరు సుబ్రమణ్యంనాయుడు, పట్టణ అధ్యక్షుడు దగ్గుబాటి సుబ్రమణ్యం నాయుడు, శవనవారిపల్లె సర్పంచ్ కోటయ్య నాయుడు, సీనియర్ నాయకులు జీవి సుబ్బరాజు, తెలుగుయువత పార్లమెంట్‌సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ సూర్యనారాయణ రాజు పాల్గొన్నారు.

## సచివాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోలు



రామాపురం, జూన్ 26, ప్రభాతవార్త:
మండలంలోని గోపగుడిపల్లి సచివాలయంలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, రాష్ట్ర రవాణాశాఖ మరియు క్రీడలా సమాచార శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఫొటోలను గ్రామ సచివాలయంలో బుధవారం ఆ గ్రామ టీడీపీ నాయకులు రెడ్డి శేఖర్, విటల్ కుమార్‌రెడ్డి, మల్లయ్య, మహేష్, కత్తి సుధాకర్, వివంజీ వెంకటరమణ, నాగ బసయ్య యాదవ్ ఫొటోలను ఏర్పాటు చేశారు.

## మాదక ద్రవ్యాలపట్ల యువత అప్రమత్తంగా ఉండాలి



మైదుకూరు జూన్ 26, ప్రభాతవార్త :
మాదక ద్రవ్యాలపట్ల యువత అప్రమత్తంగా ఉండాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పి.నారాయణరెడ్డి తెలిపారు. ప్రపంచ మాదక ద్రవ్యాల నివారణ దినోత్సవం సందర్భంగా బుధవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నారాయణరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలపట్ల అప్రమత్తంగా ఉండి, అలాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని పిలుపు నిచ్చారు. తదనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.వి.కృష్ణారెడ్డి ఇతర అధ్యాపకులు మరియు విద్యార్థి, విద్యార్థులు పాల్గొని పట్టణంలొని బద్వేల్ సర్కిల్ నుండి రాయల్ కూడలి వరకు ఓయువత మేలుకో - డ్రగ్స్ మానుకో అంటూ,డ్రగ్స్‌కు బానిస కావద్దు -జీవితాన్ని కోల్పోవద్దు అంటూ నినిదాలు చేశారు. ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా డ్రగ్స్ రహిత యువత వంటి స్లోగన్ల ద్వారా పట్టణంలోని ప్రజలను మరియు యువతను మాదక ద్రవ్యాలపట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. పట్టణంలోని రాయల్ కూడలి నందు మానవ హారం నిర్వహించి తర్వాత ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అర్బన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎపి.మస్తాన్,ఎక్సైజ్ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్ జయరామనాయుడు. ఎక్సైజ్ ఎస్సై.వరుణ్ కుమార్ రెడ్డి.ఆర్ఆర్‌సి కోఆర్డినేటర్ అయ్యవారురెడ్డి, తెలుగు అధ్యాపకులు అనూరాధ,వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు నవనీశ్వర్‌రెడ్డి, కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు శ్రీనివాసులు, స్కిల్ హబ్ అధ్యాపకులు కేశవ కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్

కడప లీగల్, జూన్ 26, ప్రభాతవార్త:
కడప నగరం బాలాజీ నగర్‌లో గల శ్రీ వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ ఎస్.బాబాఫకృద్దీన్ న్యూ మాడ్యూల్ లీగల్ సర్వీసెస్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయసేవాధికార సంస్థ (నల్సా) వారి ట్రాఫికింగ్ మరియు కమర్షియల్ లైంగిక దోపిడీ బాధితులు పథకం, 2015ను వివరించారు. ప్రాథమిక హక్కులు, విధులు, బాల్య వివాహాలు, బాల్య న్యాయచట్టం, ఫోక్సో చట్టం తదితర చట్టాల విధి విధానాలు, అంశాలు వివరించారు. నల్సా పథకం గురించి వివరించారు. ఆరోగ్య సమస్యలు వచ్చినప్పుడు రిజిస్టర్ మెడికల్ వైద్యాధికారి దగ్గరకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.నాగరాజు, అసిస్టెంట్ డ్రగ్స్ కంట్రోల్ డిపార్ట్‌మెంట్ నాగ కిరణ్‌కుమార్, జిల్లా ప్రోగ్రాం మేనేజర్ భాస్కర్, దిశ సబ్ ఇన్స్‌పెక్టర్ ఆఫ్ పోలీస్ నస్రీన్, వన్‌స్టాప్ సెంటర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీమతి అశ్విని, ప్రెసిడెంట్ భారతరత్న మహిళా మండలి ఉజ్వల హోం అండ్ స్వాదర్ హోం నిర్వాహకులు శ్రీమతి సరస్వతమ్మ, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ఛైర్పర్సన్ సాంబశివరావు, డిప్యూటీ చీఫ్ లీగలైట్ డిఫెన్స్ కౌన్సిల్ మనోహర్, వెంకటేశ్వర ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ డా.సుదర్శన్‌రెడ్డి, పారా లీగల్ వాలంటరీలు దశరథరామిరెడ్డి, శ్రీనివాసులు, విష్ణు, శిరీష, ఎన్జీవోలు, ప్రొఫెసర్లు, లెక్చరర్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు స్థానిక సంస్థలు అడ్డంకి కారాదు

కడప కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:



మున్సిపల్ నగరాలలో కానీ, గ్రామాల్లో కానీ కొన్ని అభివృద్ధి పనులు చేయాలంటే తీర్మానాలు అవసరం అవుతాయని కడప నగర మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థలలో పాలక వర్గాలు, ప్రతిపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఉండడం వల్ల అభివృద్ధి పనులకు ఆటంకాలు ఉంటాయన్నారు. కనుక ఇటువంటి పరిస్థితులను రానివ్వకూడదని తెలిపారు. అభివృద్ధి జరగాలంటే స్థానిక సంస్థలు కూడా సహకరించాలన్నారు. కడపలో విలేకరులతో మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా మాట్లాడుతూ గతంలో అప్రజాస్వామికంగా స్థానిక సంస్థల ఎన్నికలు జరిగాయి కాబట్టి అభివృద్ధికి ఆటంకం కలగకూడదు. ప్రభుత్వం చొరవ తీసుకొని విచక్షణాధికారాన్ని ఉపయోగించి స్థానిక సంస్థల పాక వర్గాలను రద్దు చేసి ఎన్నికలు నిర్వహించడం సమంజసంగా ఉంటుందని అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

## మద్యం దుకాణంలో చోరీ

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 26, ప్రభాతవార్త:
మద్యం దుకాణానికి ఉన్న రెండు ద్వారాలు పగలగొట్టి మద్యం దుకాణంలో ఉన్న దాదాపు రూ.2లక్షలు నగదు దుండగులు ఎత్తుకెళ్లారు. సమాచారం అందుకున్న కడప ఎక్సైజ్ సూపరింటెండెంట్ గోపాల్ పరిశీలించి విచారణ చేపట్టారు.



## మర్యాదపూర్వక కలయిక

రాయచోటి, జూన్ 26, ప్రభాతవార్త:



రాయచోటి ఆర్టీసీ డిపో ఎన్ఎంయూ నాయకులు బుధవారం రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి సుగవాసి ప్రసాద్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ టీడీపీ నాయకులు, ఎన్ఎంయూ గౌరవాధ్యక్షుడిని గజ మాల వేసి శాలువా కప్పి సత్కరించారు.

## మత్తు పదార్థాలపై పోలీసులు అవగాహన

రైల్వేకోడూరు, జూన్ 26, ప్రభాతవార్త:



రైల్వేకోడూరు పట్టణంలో మత్తు పదార్థాలపై విద్యార్థులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యదశమించే మత్తు పదార్థాలను వ్యతిరేకించాలని వాటి జోలికి వెళ్లకుండా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబరచాలని రైల్వేకోడూరు సిఐలు టి బాబు సురేందర్ రెడ్డిలు అన్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రముఖ జూనియర్ కళాశాలలు విద్యార్థిని విద్యార్థులలో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మత్తు జోలికి వద్దు అని నినాదాలు చేశారు. ఆర్ ఎస్ రోడ్డు నుండి బస్టాండ్ వరకు భారీగా ర్యాలీని నిర్వహించి, బస్టాండ్ వద్ద మానవ ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞను నిర్వహించారు.

# జాతీయ కళాశాలల ర్యాంకింగ్‌లో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల

**రాజంపేట అర్బన్, జూన్ 26, ప్రభాతవార్త:**

ది వీక్ మ్యాగజైన్ ప్రచురించిన జాతీయ కళాశాల ర్యాంకింగ్‌లో అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల వివిధ విభాగాలలో టాప్ ర్యాంకింగ్‌లలో నిలిచింది. ది వీక్ పత్రిక ప్రతి ఏడాది జూన్ మాసంలో భారతదేశంలోని కళాశాలల ర్యాంకింగ్‌లలో నిలిచింది. ది వీక్ పత్రిక ప్రతి ఏడాది జూన్ మాసంలో భారత దేశంలోని కళాశాలల ర్యాంక్‌లను ప్రచురిస్తుంది. ఈ సర్వేను ప్రతి కళాశాలలో నిర్వహించి అక్కడ ఉన్న మౌళిక సదుపాయాలు, అధ్యాపకులు నాణ్యత, పరిశోధన ఫలితాలు, ప్లేస్‌మెంట్ రికార్డులు మరియు తల్లిదండ్రుల ఫీడ్ బ్యాక్‌ను ఉద్దేశించి ర్యాంక్‌లను ఇవ్వడం జరుగుతుంది. ఈ ర్యాంకింగ్‌లో స్థానిక అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాల ఆంధ్రప్రదేష్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో 8వ ర్యాంక్‌ను, అలాగే సౌత్ జోన్ ఇంజనీరింగ్ కళాశాలలో 51వ ర్యాంక్, అఖిల భారత్ ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో 81వ ర్యాంక్, భారతదేశంలో బెస్ట్ ఇంజనీరింగ్ కళాశాలలో 109వ ర్యాంక్‌ను కైవసం చేసుకోవడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ఎంవి నారాయణ తెలియజేశారు. కళాశాల వ్యవస్థాపకులు డాక్టర్ సి.గంగిరెడ్డి మాట్లాడుతూ ఈ ర్యాంక్‌లె సాధించేందుకు అధ్యాపకులు, విధ్యార్థుల కృషికి నిదర్శణమని కొనిఆడారు. అన్నమాచార్య కళాశాల విద్య, పరిశోధన, ఆవిష్కరణలలో అధ్బుతాలకు నిదర్శనమన్నారు. యూనివర్సిటి రిజిస్ట్రార్ డాక్టర్ ఎన్.మల్లికార్జున రావు జాతీయ కళాశాలల ర్యాంకింగ్‌లో తమ కళాశాల ఉండడంపై హర్శం వ్యక్తం చేశారు.



కుప్పంలో సిఎం చంద్రబాబును కలిసిన గాజుల ఖాదర్‌బాషా

## విద్యా సామగ్రి పంపిణీ చేయడం సంతోషదాయకం

**రామాపురం, జూన్ 26, ప్రభాతవార్త:**

పేద విద్యార్థులకు 2024-25 విద్యా సంవత్సరంలో విద్యా సామగ్రి పంపిణీ చేయడం సంతోషదాయకమని మండల విద్యాశాఖ అధికారులు రామకృష్ణుడు, జయచంద్ర అన్నారు. మండలంలోని రాచపల్లి పంచాయతీ గంగనేరులో బుధవారం కీ.శే ప్రధానోపాధ్యాయుడు వెంకటన్న జ్ఞాపకార్థ ఆయన కుమారుడు వాసుదేవ్ కుమార్ గంగనేరు వెంకటాపురంలోని మూడు ప్రాథమిక పాఠశాలలో 150 మంది పేద విద్యార్థులకు నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిళ్లు పంపిణీ చేవారు. ఈ సందర్భంగా వాసుదేవ మాట్లాడుతూ ఎపేద విద్యార్థుల పట్ల ప్రేమతో తన తండ్రి వెంకటన్న జ్ఞాపకార్థంగా తన సొంత ఊర్లో ఉన్న పేద విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేయడం సంతోషంగా ఉన్నారు. చాలా మంది విలాసాలకు డబ్బులు ఖర్చు పెడుతుంటారని అలాంటి వారు విద్యార్థుల కోసం కొంత మొత్తంలో ఖర్చు పెడితే పేద పిల్లలు చదువులో రాణించగలరన్నారు. దాతలు ముందుకు వచ్చి పేద విద్యార్థుల కోసం విద్యా సామగ్రిని పంపిణీ చేయాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## ఆకట్టుకున్న దుర్యోధన వధ



**పీలేరు, జూన్ 26 ప్రభాతవార్తః**

స్థానిక ఆర్టీసీ ఆవరణంలో నిర్వహించిన పంచమవేద మహాభారత యజ్ఞంలో భాగంగా బుధవారం సాయంత్రం దుర్యోధన వధ ఆకట్టుకుంది. 18 రోజులు పాటు పంచమ వేద మహాభారత యజ్ఞం పగలు హరికథ, రాత్రి నాటక ప్రదర్శన దిగ్విజయంగా ముగిసింది. దుర్యోధనుడు, భీముడు వేషదారణలో దుర్యోధన వధ కార్యక్రమం పలువురిని ఆకట్టుకుంది. దుర్యోధన వధ అనంతరం ధర్మరాజు వారి పటాభిషేకం, తరువాత రాత్రికి ద్రౌపదిమాత అగ్నిగుండ ప్రవేశం రాత్రికి శాసవుల చిన్నమ్మ నాటకం నిర్వహించారు. దీంతో మహాభారత యజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో మహాభారత ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వల్ల కలిగే నష్టాలను
# ప్రజలకు అవగాహన కల్పించాలి

**ప్రొద్దుటూరు, జూన్ 26, ప్రభాతవార్త:**



ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలో ఇప్పటికే ప్లాస్టిక్ వస్తువుల నిషేధం కొనసాగుతుందని ప్లాస్టిక్ వాడటం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు అవగాహణ కల్పించాలని మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. బుధవారం పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం అమలుపై మున్సిపల్ సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సంధర్బంగా ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహణ కార్యక్రమాలు నిర్వహిచాలని ఆదేశించారు. ప్లాస్టిక్ నిషేధం అమలు చేయని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నిదానాలలోకెల్లా విద్యాదానం గొప్పది



**బద్వేలు అర్బన్ , జూన్ 26, ప్రభాతవార్త :**

శ్రీ రాచపూడి నాగభూషనం విద్యాసంస్థల అదినేత, దివంగత నేత రాచపూడి నాగభూషణం వర్ధంతి సందర్భంగా గురువారం బద్వేలు పట్టణంలోని ఎరుకల పాళెం ఎంపీపీ పాఠశాలలో చదువుతున్న 100 మందికి పైగా విద్యార్థులకు అన్ని రకాల విద్యాసామాగ్రి వస్తువులు అలాగే లక్ష్మిపాళెంలోని ఎంపీయూపీ పాఠశాలలోని సుమారు 120 మంది విద్యార్థులకు పలకల వితరణ కార్యక్రమాన్ని మున్సిపల్ వైస్‌చైర్మన్ రాచపూడి సాయిక్రిష్ణ, డాక్టర్ దిలీప్ గుప్తా, మునగా చలమయ్య, పద్మనాభయ్య చేతుల మీదుగా విద్యా సామాగ్రిని వితరణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ తండ్రి వర్ధంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను నెరవేర్చుకోవాలన్నారు. ఇలాంటి విద్యాసామాగ్రిని పలు పాఠశాలలకు అందజేస్తామన్నారు. అనంతరం రాచపూడి నాగభూషణం పవిత్రాత్మకు శాంతి కలగాలని పలువురు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవరాజు, అరుణకుమారి, జయమ్మ, సంగీత సుధారాణి, పాలా శ్రీనివాసుల రెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

**కడప కార్పొరేషన్, జూన్ 26, ప్రభాతవార్త:**



కడప నగరంలో పాత బస్టాండు ఎదుట ఉన్న జ్యోతిరావు పూలే సర్కిల్ నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వెంటనే పూర్తి చేయాలని భాజపా రాష్ట్ర కార్యదర్శి ఎం.బాలకృష్ణ యాదవ్ అదికారులకు విజ్ఞప్తి చేశారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి బాలకృష్ణ యాదవ్ ఆధ్వర్యంలోని బుధవారం పాత బస్టాండు కూడలిని ఉదయం భాజపా బృందం పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పాత బస్టాండు కూడలిలో పెండింగ్‌లో ఉన్న జ్యోతి రావు పూలే సర్కిల్, పాత బస్టాండు ప్రాంగణంలోని వసతులను, లోటుపాట్లను భాజపా బీందం పరిశీలించామన్నారు. బస్టాండు ప్రాంగణంలో అనుమతి లేకుండా ఆక్రమణకు గురైన ప్రాంతాలను వెంటనే ఖాళీ చేయించాలని కోరారు. పార్కింగ్ విషయంలో ఒక నిర్ధిష్టమైన ప్రణాళిక తయారు చేసి బస్సులకు మరింత విశాలంగా బస్టాండును క్రమబద్దీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్త అధికారులకు సూచించడం జరిగింది. అధికారులు కూడా ఎంతో సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కడప నగరపాలక సంస్థ డీఈ ఈ శ్రీనివాస్, సునీల్‌కుమార్, భాజపా నాయకులు గోసుల శ్రీనివాసులురెడ్డి, భాజపా జిల్లా ఉపాధ్యక్షులు వి.వి.చలపతి, కల్యాణ్‌రాజ్, రవీంద్రనగర్ మండల భాజపా అధ్యక్షుడు హరి నారాయణరావు, భాజపా మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు శోభాభాయ్, భాజపా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, మల్లేశ్వర్‌రెడ్డి, పవన్ పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు పరిష్కరించండి

**ప్రొద్దుటూరు, జూన్ 26, ప్రభాతవార్త:**




ప్రొద్దుటూరు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డికి ఆంధ్రప్రదేష్ స్టాఫ్ నర్స్ ట్రబుల్ కమిటి విజ్ఞప్తి చేసింది. బుధవారం స్దానిక నెహ్రూ రోడ్డులోని టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే వరదను నర్సులు నేరుగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సంధర్భంగా ఆంధ్రప్రదేష్ స్టాఫ్ నర్స్ ట్రబుల్ కమిటి ఆధ్వర్యంలో ప్రొద్దుటూరు నియోజకవర్గం ఎమ్మెల్యేగా విజయం సాధించిన నంద్యాల వరదరాజుల రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఘనంగా సత్కరించారు. ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసునతన్న కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించాలని వారు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వరద రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ప్రత్యేకంగా కలిసి కాంట్రాక్ట్ స్టాఫ్ నర్సుల సమస్యలు వివరించి పరిష్కారం చేసేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ నర్సులు లక్ష్మి, సుధా, సువర్ణ, అరుణ, సుబ్బమ్మ, రమణి, రాణి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా నడివీధి గంగమ్మ జాతర

**మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :**



పట్టణంలోని నడివీధి గంగమ్మ జాతర బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ జాతరను గత వారం రోజులు క్రితం మధుసూధన థియోటర్ వద్ద రెండవ ఏటిలో కొర్ల గంగమ్మను ప్రతిష్టించడంతో జాతర మొదలైంది. అనంతరం రూరల్ మండలంలోని ఈశ్వరమ్మ కాలనీలో ప్రత్యేకంగా కొర్ల గంగమ్మను మంగళవారం పగలు ప్రతిష్టించారు. ఈ అమ్మవారిని కొత్తపల్లె, ఈశ్వరమ్మకాలనీ, ఇతర గ్రామీణ ప్రాంత ప్రజలు, పట్టణంలోని పాత ఊరు, త్యాగరాజవీధి, అప్పారావువీధి, మల్లికార్జున బ్రిడ్జివరకు ప్రజలు దీలు బోనాలు పట్టారు. అనంతరం నడివీధి గంగమ్మను నెహ్రూబజార్‌లో మంగళవారం అర్ధరాత్రి ప్రత్యేకంగా ప్రతిష్టించారు. నడివీధిలో అమ్మవారిని ప్రతిష్టించడంతో నడివీది గంగమ్మ జాతరగా పిలవబడేది. ఈ జాతరను బుధవారం పట్టణంలోని అప్పారావు వీధి, అప్పారావుతోట, త్యాగరాజవీది, పూలవీధి, దేవళం వీధి, పంచరత్నవీధి, నెహ్రూబజార్, చిత్తూరుబస్టాండు, బెంగుళూరు బస్టాండు వరకు మహిళలకు దీలు బోణాలు పట్టి, జంతుబలులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణంలోని పలువురు భక్తాదులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబునాయుడుని కలిసిన శంకర్‌యాదవ్

**మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా విచ్చేసిన ఆయనను తంబళ్లపల్లె మాజీ ఎమ్మెల్యే శంకర్‌యాదవ్ కలిశారు. బుధవారం సిఎం చంద్రబాబునాయుడు రెండు రోజులు పాటు కుప్పం పర్యటన ముగించుకొని తిరిగి విజయవాడకు ప్రత్యేక విమానంలో వెలుతుండగా బెంగుళూరు విమానాశ్రయంలో మర్యాద పూర్వకంగా ఆయనను కలిసి వీడ్కోలు పలికారు. ఈ సందర్బంగా తంబళ్లపల్లె నియోజకవర్గంలో టిడిపి బలోపేతంపై ప్రధానంగా చర్చించుకొన్నట్లు తెలుస్తోంది. ఆయనతో పాటు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## డెంగ్యూ, మలేరియాపై అవగాహణ



**సిద్ధవటం, జూన్ 26, ప్రభాతవార్త:**

సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామ పంచాయతీ లక్ష్మీపురం, మహబూబ్ నగర్ గ్రామాల్లో బుధవారం మాధవరం వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ పర్యవేక్షణలో డెంగ్యూ, మలేరియాపై అవగాహణ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివకుమార్, మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు, హెల్త్ సూపర్‌వైజర్ రమణయ్య, ఆరోగ్య కార్యకర్తలు, ఆశ వర్కర్లు, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు. డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ మాధవరం హౌస్ టూ హౌస్ సర్వే చేసి లార్వా పిచికారి చేశామని మీ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా పెట్టుకోవాలని ముఖ్యంగా నీరు నిల్వ లేకుండా ప్రతి ఒక్కరు చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు మాట్లాడుతూ వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అధ్యక్షతన లక్ష్మిపురం, మహబూబ్ నగర్ గ్రామాల్లో విశ జ్వరాలు సోకకుండ అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి ఆ ప్రాంతంలో దోమలు ఉత్పత్తి చెందకుండా 50ఇండ్లకు పైన సర్వే చేసి ఆ ప్రాంతంలో స్ప్రేయింగ్ చేయించడం జరిగిందని, అలాగే డెంగ్యూ, మలేరియాపై ప్రజలకు అవగాహణ కల్పించామని అన్నారు. జూలై 1 నుండి ఆగస్టు 30వ తేది వరకు డయేరియా క్యాంపు జరుగుతుందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరు కూడ మీ పరిసర ప్రాంతాల్లో శుభ్రంగా పెట్టుకోవాలని అన్నారు.

## మలిగి సారధ్యంలో వైభవంగా కోటకొండ గంగమ్మ జాతర

**తంబళ్లపల్లె, జూన్ 26, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె నియోజకవర్గ కేంద్రంలోని ప్రజల ఆరాధ్య దైవం కోటకొండ గంగమ్మ జాతర తెదేపా నాయకుడు మలిగి మధుసూదన్‌రెడ్డి సారథ్యంలో వైభవంగా జరిగింది. ఉదయం తంబళ్లపల్లె, పరసతోపు పంచాయతీలోని 36 గ్రామాల్లోని మహిళలు పెద్దఎత్తున ఊరేగింపుగా గంగమ్మ తల్లికి దీలు బోణాలు సమర్పించారు. సాయంత్రం ఆలయంతో పాటు పరిసర ప్రాంతాలు విద్యుత్తు దీపాలంకరణతో పాటు బాణాసంచా పేల్చుతూ ప్రత్యేక వాయిద్య బృందాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. 10 గ్రామాల నుంచి చాందిని బండ్ల మెరవణులు, పోతుల రాజు విన్యాసాలు, పురాతన కళలు, కోలాటాలు, చెక్క భజనలు, కొమ్ము వాయిద్యాలు, మంగళ వాయిద్యాలు ప్రజలను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మలిగి మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలు కోట కొండ గంగమ్మ ఆవీర్వాద బలంతో పాడి పంటలు, సమృద్ధిగా పండి ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలు సామరస్యంగా ప్రశాంతంగా జాతర నిర్వహించుకోవాలని కోరారు. ఆయన వెంట కుమార్ నాయుడు, ఆకుల రెడ్డప్పరెడ్డి, చంద్రశేఖర్, మణి, శ్రీనివాసులు, తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో దీపోత్సవం

**రామసముద్రం, జూన్ 26 ప్రభాతవార్త :**



రామసముద్రం మినికి గ్రామంలో శ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయంలో దీపోత్సవం నిర్వహించారు. దీపోత్సవం అత్యంత వైభంగా ఉదయం స్వామివారికి సుప్రబాత సేవతో ప్రారంభమైంది. బుధవారం హోమం, మంగళహారతి, దీపోత్సవం, పుష్పపల్లకితో పాటు ప్రసాద వినియోగం అనంతరం తోమాల సేవా అత్యంత వైభవంగా నిర్వహించారు. రాత్రి పౌరనానిక నాటక ప్రదర్శన నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో మినికి గ్రా ప్రజలు, భక్తాకులు, అర్చకులు పాల్గొన్నారు.

## ఆలయమాన్యం భూముల పరిరక్షణకు చర్యలు

**మదనపల్లె, జూన్ 26 ప్రభాతవార్త :**



పట్టణంలోని మేధరవీధి అంజినేయ స్వామి ఆలయ మాన్యం భూముల పరిరక్షణకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. బుధవారం ఆర్టీసి బస్టాండుకు సమీపంలోని ఆంజినేయస్వామి ఆలయ మాన్యం భూములను ఆయన పరిశీలించారు. పట్టణ నడిబొడ్డున దాదారు. 1.50ఎకరాల కోట్లరుపాయల విలువైన స్థలం వృధాగా ఉండడమే కాకుండా ఆక్రమణలకు గురవుతుండడంతో వెంటనే రక్షణకు చర్యలు తీసుకోవాల్సిందిగా రెవెన్యూ, ఎండోమెంటు అధికారులను ఆదేశించారు. ఆలయ భూములను పూర్తిస్థాయిలో సర్వేచేసి, ఎండోమెంటు ఆధ్వర్యంలో షాపింగ్‌కాంప్లెక్స్, మాల్ నిర్మాణం జరిపేందుకు ప్రతిపాదనలు, యాక్షన్‌ప్లాన్ తయారు చేయాలన్నారు. ఈ కాంప్లెక్స్ ఏర్పాటుతో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చూస్తామన్నారు. పట్టణాన్ని పూర్థిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు రూ.500కోట్లతో ప్యాకేజి మంజూరు విషయాన్ని సిఎం చంద్రబాబు దృష్టికి తీసుకెలుతున్నట్లు తెలిపారు. పట్టణంలో పలుచట్ల ఫ్లైఓవర్‌లు నిర్మాణం చేపట్టి, పట్టణ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలుస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ ఫలితాలలో డాక్టర్ బీజేఎస్ఆర్, సుభాష్ గాయత్రి విద్యార్థుల ప్రతిభ



**బద్వేలు అర్బన్ , జూన్ 26, ప్రభాతవార్త :**

రాష్ట్రవ్యాప్తంగా వెలువడిన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో డాక్టర్ బీజేఎస్ఆర్ , సుభాష్ గాయత్రి విద్యార్థులు తమ ప్రతిభను చాటారు. జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో వరుణ్‌కుమార్ 440 మార్కులకు గాను 433 , ఎంపీసీ విభాగంలో పఠాన్ సాజిద్ 470 మార్కులకు గాను 464 మార్కులు సాధించి టౌన్‌ఫస్ట్‌గాను, రామమోక్షిత, శ్రీ కళతో పాటు ఎస్. కార్తిక్‌నాథ్‌రెడ్డి 462 మార్కులు సాధించి టౌన్ సెకండ్‌గా నిలిచారు . అలాగే ఎ.సుమంత్‌కుమార్‌రెడ్డి 459, ఆర్.లిఖిత్457, ఎస్. అనూష, విష్ణువర్ధన్, శ్రావణి 455 మార్కులు ఎం.పూజిత, ఎం. చైతన్య గణేష్ 454, కె.సాయిసాత్విక్ 453, ఇలా సుమారు 67 మంది విద్యార్థులకుపైగా 400 మార్కులు సాధించిన వారిలో ఉన్నారు. వీరిని బీజేఎస్ఆర్, సుభాష్ గాయత్రి కళాశాలల ప్రిన్సిపాల్‌లు సిబ్బంది మరియు విద్యార్థులను అభినందించారు. ఇంతటి ఘన విజయానికి కారణమైన విద్యార్థులను, అధ్యాపకులను వారు అభినందించారు.


